స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రులు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ఈనెల 15న నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పతాకావిష్కరణ కార్యక్రమాలకు కడప, అన్నమయ్య జిల్లాలకు రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కర్నూలుకు చెందిన మైనార్టీ శాఖా మంత్రి నస్యం మహమ్మద్ ఫరూఖ్, అన్నమయ్య జిల్లాకు రాష్ట్ర రవాణా, యువజన,క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని నియమించింది.



పంచాయతీలను అభివృద్ధి చేయండి : డిపిఒ

సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ ధనలక్ష్మి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పనిచేయాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు డిపిఒ ఎం.ధనలక్ష్మి సూచించారు. ఆర్‌జిఎస్‌ఎ స్కీమ్ కింద ఎపిసిఆర్‌డి పిఆర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిపిఒ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శానిటేషన్, ఎస్‌డబ్ల్యూపిసి, జిపిడిపి అనే అంశాలపై ప్రతీ గ్రామ పంచాయతీ చూడచక్కని గ్రామపంచాయతీలుగా రూపొందించాలని సూచించారు.మొదటి స్థానం పొందిన పంచాయతీకి రూ.25వేలు బహుమతి ని కలెక్టర్ అందిస్తారని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పిఆర్-వన్ యాప్ ద్వారా ప్రస్తుతం జరిగే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలైన క్లోరినేషన్, మురుగునీటి కాలువలు శుభ్రం చేయుట వంటి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించి ఫొటోలు అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడ కుండా తరచూ పాగింగ్ చేయాలని, తాగునీటి ట్యాంకర్లను ప్రతి 15 రోజులకు ఒక్కసారి శుభ్రం చేయా లని తెలిపారు. సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ముందుకు సాగా లని తద్వారా ప్రతి పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని కోరారు. ఆర్థిక సం ఘం నిధులను ఎప్పటికప్పుడు వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే మూడు సంవ త్సరాలు పాలన కాలం ముగిసిందని, ఇక రెండు సంవత్స రాలు పదవీకాలం ఉందని, దీనిని దృష్టి లో ఉంచుకొని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిఎల్‌పిఒ నాగరాజు, ఎంపిడిఒ భానుప్రసాద్, ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పాలన అవినీతిమయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా పాలన అవినీతిమయమని అధికారులతో కలిసి రూ.200 కోట్ల అనధికార లే అవుట్లకు అనుమతిచ్చారని, అలాంటి వ్యక్తి తాను నిజాయితీ పరుడునని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని మున్సిపల్ మాజీ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డుల దగ్ధం అంశంపై తాను తెల్లకాగితం లాంటి వాడినని, అవినీతి, అక్రమాలకు తాను దూరమని మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా చెప్పిన విషయాలను ఆయన గుర్తు చేశారు. మదనపల్లి పరిసరాలలో అనధికార లే అవుట్లులు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్నారు. మాజీ ఆర్‌డిఒలతో కలిసి అంతులేని అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. దీని వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి హస్తం ఉందని పేర్కొన్నారు. వ్యతిరేకంగా ఎవరైనా విమర్శలు చేస్తే వారిపై కక్షపూరితంగా వ్యవహరించడం ఆయన నైజమన్నారు. అందుకు తానే నిదర్శనమని, తన మెడికల్ దుకాణాన్ని తప్పుడు ఆరోపణలు చేసి మూసి వేయించారన్నారు. మదనపల్లి నియోజకవర్గం వక్ఫ్ బోర్డుకు సంబంధించిన రూ.200 కోట్లు వైసిపి ప్రభుత్వానికి అప్పనంగా అప్ప గించారన్నారు. ప్రభుత్వం నుండి రూ.500 కోట్లు తీసుకొచ్చి ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పి, ఒక్క రూపాయి తీసుకొచ్చిన పాపాన పోలేదన్నారు. చాలామంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే వ్యవహార శైలిపై ఆయన సోదరుడు ప్రస్తుత ఎమ్మెల్యే షాజహాన్ బాషా విమర్శలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటన వెనుక ఆయన హస్తం లేకపోతే ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు ఎందుకు తన నివాసంలో ఉంచుకున్నారని ప్రశ్నించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనలో సిఐడి వెల్లడించే నివేదికతో ఎవరు తెల్లకాగితమో, ఎవరు నిజాయితీ పరులో తెలిసిపోతుందన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్

డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఆపస్ నాయకులు

117 జీవోను రద్దు చేయాలి : ఆపస్

ప్రజాశక్తి- రాయచోటి

జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. నరసింహులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా విద్యా శాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయ పని సర్దుబాటు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తు ందన్నారు. అందులోని సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ దృష్టికి తెలియజేయాలని విద్యా శాఖాధికారిని కోరామని చెప్పారు. గత ప్రభుత్వం జారిచేసిన జీవో 117 వల్ల విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నూతన ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రమణారెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల నుండి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కలపాలని, ఉపాధ్యాయులకు వెంటనే ఉద్యోగోన్నతలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు దాటితే 3వ పోస్ట్ కేటాయించాలని, తర్వాత ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురామ్ మాట్లాడుతూ తెలుగు మాధ్యమం కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుమతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

వెలుగు పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్ : వెలుగు వృద్ధాశ్రమం, ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం మహాకార్య ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పూర్ణిమ, సెక్రటరీ వాణి, సిబ్బంది ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్, దృష్టి నయనదామా డాక్టర్ వంశీధర్ రెడ్డి 50 మంది వృద్ధులకు, 80 మంది విభిన్న ప్రతిభావంతులకు కంటి పరీక్షలు చేశారు. శస్త్ర చికిత్సలు అవసరమయ్యే వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని పూర్ణిమ తెలిపారు. ఈ సందర్భంగా మహాకార్య ఫౌండేషన్ సభ్యులకు పాఠశాల సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. వారిని సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఇమ్మానుయేల్ రాజ్, రాజశేఖర్, సిబ్బంది హర్ష, పృథ్వి, వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్ వర్కర్ గీత, వెలుగు సిబ్బంది, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

ఆర్‌టిసి అద్దె రూముల టెండర్లలో అవినీతి

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప ఆర్‌టిసి బస్టాండ్‌లోని ఖాళీ స్థలం, బాడుగ రూముల టెండర్లలో అవినీతి చోటుచేసుకుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫోర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాష, మహిళా విభాగం జిల్లా చైర్మన్ విమల, కార్యదర్శి దివ్య ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. లంచం ఇచ్చిన వారికి, అధికారులకు నచ్చిన వారికి ఎలాంటి నిబంధనలు లేకుండా ఖాళీ స్థలం టెండర్లు పిలిచిన వారికి బాడుగ రూములు దారాదత్తం చేశారని తెలిపారు. ఆర్‌టిసి ఉన్నత అధికారుల నిర్ణయం వల్ల ఎన్నో కుటుంబాలు బలి అవుతున్నాయని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు న్యాయ విచారణ చేపట్టి న్యాయం చేయాలని తెలిపారు.

కెరీర్ కౌన్సెలింగ్‌తోనే సరైన మార్గం

ప్రజాశక్తి - కడప : సరైన మార్గం ఎంచుకోవడంలో కెరీర్ కౌన్సెలింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ అన్నారు. శుక్రవారం జిల్లా యువజన సర్వీసుల శాఖ స్టెప్ ఆధ్వర్యంలో కడప నగరంలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో 'కెరీర్ కౌన్సెలింగ్' పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టెప్ సిఇఒ సాయి గ్రేస్, కెరీర్ కౌన్సిలర్ వి. భాస్కర్ వర్మ మాట్లాడుతూ కెరీర్ కౌన్సెలింగ్ లో ప్రొఫెషనల్ కౌన్సిలర్లు మార్గ నిర్దేశం చేస్తారని చెప్పారు. వారు జాగ్రత్తగా రూపొందించిన మూల్యాంకన సాధనాలను ఉపయో గించడం తోపాటు మనలో ఉన్న నైపుణ్యాలు, లోపాలపై సలహాలను అంది స్తారన్నారు.

విప్లవ జోహార్లు తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

'బుద్ధదేవ్' మృతి తీరని లోటు : సిపిఎం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట పట్టణంలో మున్సిపల్ కార్మికులతో కలిసి బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 11 ఏళ్ల పాటు బెంగాల్ ముఖ్య మంత్రిగా సిపిఎం నుంచి బుద్ధదేవ్ పనిచేశారని, బెంగాల్లో 34 ఏళ్ల సిపిఎంతో పాటు వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని తెలిపారు. బుద్ధదేవ్ జీవితం ఆదర్శప్రాయమని, పశ్చిమ బెంగాల్‌కు నిస్వార్థ సేవలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రమణ, ప్రసాద్, లక్ష్మీదేవి, సురేష్, సతీష్ పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య

కాన్పుల శాతం పెంచండి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పుల శాతం పెంచాలని, ఇందుకోసం గ్రామాల్లో అవగాహన కల్పించాలని డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చింతపర్తి పిహెచ్‌సిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి, డ్రగ్స్ స్టోర్, డెలివరి రూమ్, సిబ్బంది హాజరుపట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అనంతరం చింతపర్తి బిసి కాలనీలో పర్యటించి, మురుగు కాల్వలు లేనిచోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు జులేఖ బేగం, సనా అయేషా, సిబ్బంది సుధాకర్, మహమ్మద్ రఫీ, ముజీబ్, భానుభి, సురేష్, కరుణ, నరసమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మదనపల్లె డివిజన్‌లో విద్యుత్ కార్మికులను పరిష్కరించాలని శుక్రవారం ఇఇ గంగాధరాన్ని ఒసి అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కలిసి విన్నవించారు. స్పందించిన ఇఇ తన దృష్టికి వచ్చే ఏ సమస్యనైనా త్వరితగతిన పరిష్కారించడానికి కృషి చేస్తానని తెలిపారు. మనం అంతా కలిసి ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయం కలగకుండా ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి మన సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తమ విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఇఇకి అసోసియేషన్ సభ్యులు బదులిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జి. రామలింగారెడ్డి, కార్యదర్శి శేషాద్రి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రెడ్డెప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జె.శ్రీనివాసులు,డి.కుమార్, సర్కిల్ ఈ.సి.మెంబర్ ఎస్.రఘు, సలహాదారు బి.వసంత రెడ్డి, కోశాధికారి డి.శివమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్.మహబూబ్ బాషా పాల్గొన్నారు.

గిరిజన పిల్లలు విద్యపై శ్రద్ధ పెట్టాలి : కలెక్టర్

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి - రాయచోటి

గిరిజన పిల్లలు విద్యపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి ప్రజలపై అవగాహన కల్పించడానికి, వారి హక్కులను పరిరక్షించడానికి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రతి జిల్లాలో ప్రభుత్వం గిరిజన హాస్టళ్లలను ఏర్పాటు చేసిందని, మంచి సౌకర్యాలు అందిస్తోందని, విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువు మీద శ్రద్ధ పెట్టాలన్నారు. ఆడపిల్లలను బాగా చదివించాలని, చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని ఈ సందర్భంగా తెలిపారు. గిరిజన పిల్లలు విద్యపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలిపారు. గిరిజనుల సమస్యలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి, తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. జిల్లాలో గిరిజన పాఠశాలలలో చదువుకుంటూ పాటలలో మంచి ప్రతి కనబరిచిన కొంతమంది విద్యార్థినులకు మొమెంటోలను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి. తేజస్విని మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల సంస్కృతి, వారి సంప్రదాయాన్ని గుర్తించడానికి 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గుర్తించిందన్నారు. ఆదివాసీలు పర్యావరణ పరిరక్షణకు, సేంద్రీయ వ్యవసాయానికి, అడవుల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర సమరంలో బిర్సా ముండా, కొమరం భీం, వంటి గొప్ప నాయకులు స్వాతంత్ర్య ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. జిల్లాలో గిరిజన హాస్టల్లో బాలల కంటే బాలికలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని గిరిజన పిల్లలందరూ వృద్ధిలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన నాయకులు నాగేంద్ర నాయక్, రామ్మూర్తి నాయక్, విశ్వనాథ నాయక్, రత్నమ్మ, తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎంతోమంది నాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడారని ఈ సందర్భంగా వారందరినీ గుర్తుంచుకోవాలన్నారు. గిరిజన పిల్లలందరూ చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వం ఎన్నో రకాల ఉపాధి కల్పన అవకాశాలు కల్పిస్తుందని, ముద్ర లోన్లు, పీఎం ఈజిపి, తదితర పథకాలను ఉపయోగించుకొని ఉపాధి పొందడమే కాకుండా ఉపాధి కల్పించాలని కోరారు. వేడుకలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, గిరిజన నాయకులు, గిరిజన, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం ఆధ్వర్యంలో..

మదనపల్లె : పట్టణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుంచి మల్లికార్జున థియేటర్ సర్కిల్ మీదుగా ఎన్‌జిఒ హోమ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్‌జిఒ హోమ్‌లో ఎపిజివైఎస్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ వర్గాల సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం గురించి తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. సమిష్టిగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను నొక్కిచెప్పారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి రాష్ట్ర కోశాధికారి టేకుమంద రెడ్డప్ప, పీలేరు నియోజకవర్గం నాయకులు కిల్లా విజయకుమార్, రాజేష్, సంఘ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణమ్మ, సంఘ మండల అధ్యక్షులు స్టూడియో మధు, నందలూరు కొండయ్య, వెంకటేష్, జలకం శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి గిరిజన యానాదులు భారీగా పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన యానాది సేవా సంఘం నాయకులు

నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నేతలు

అంబేద్కర్‌కు అవమానం శోచనీయం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. గురువారం విజయవాడలోని అంబేద్కర్ వనంలో జరిగిన దుర్ఘటనకు నిరసనగా రాజంపేట ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహానికి పాలతో అభిషేకం చేసి, పూలమాలలు వేసి మూకుమ్మడిగా నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దుండగులు అలాంటి చర్యలకు పాల్పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుండడం సరికాదని, ఇప్పటికైనా దళితుల మనోభావాలను దెబ్బతీస్తున్న వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహ శిలాఫలకానికే రక్షణ లేకపోతే ఇక రాష్ట్రంలో దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. అంబేద్కర్‌ను అవమానిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత నాయకులు దండు గోపి, దాసరి పెంచలయ్య, ఏపీ ఎంఆర్‌పిఎస్ నాయకులు బొజ్జా పెంచలయ్య, జీరో పల్లి భాస్కర్, సోమ బత్తిన శ్రీనివాసులు, కొమ్మ ఎల్లయ్య, కత్తి నరసింహులు పాల్గొన్నారు.

రాజంపేటను అభివృద్ధి పథంలో నడిపించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటను అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లెల శ్రీవాణి కోరారు. శుక్రవారం విజయవాడ సచివాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించి రోడ్లు, డ్రెయినేజీ అభివృద్ధి చేయాలని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అధ్యాపకుల కొరత ఉందని, సిబ్బందిని నియమించి పాఠశాల భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరినట్లు శ్రీవాణి తెలియజేశారు.

లోకేష్ బాబుతో మల్లెల శ్రీవాణి

పేకేటి వెంచర్స్‌తో 'మిట్స్' ఒప్పందం

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పేకేటి వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్, హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చు కున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. సాంకేతిక విద్యా ప్రక్రియను సుసంపన్నం చేయడానికి సివిల్ ఇంజినీరింగ్ క్రమశిక్షణలో విద్యార్థులకు అందించే విద్య నాణ్యతను పెంపొందించడానికి సంయుక్తంగా పని చేయడానికి ఈ అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నైపుణ్యం ఆధా రిత శిక్షణ, విద్య, ప్లేస్‌మెంట్‌లో సహాయం, ఇంటర్న్‌షిప్ అందించడం, నిపుణుల ఉపన్యాసాలు, అతిథి ఉపన్యాసాలు వంటి వాటిలో సహకారం ఈ కంపెనీ తరుపున ఉంటుందని అన్నారు. కళాశాల చివరి సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉమ్మడి మార్గదర్శకత్వంలో ప్రాజెక్ట్ వర్క్ లను, పరిశోధనను ఎంచుకోవడానికి, నిర్వహించడానికి ఈ కంపెనీ తరుపున అందిస్తారని అన్నారు. ఒప్పంద కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సుదీర్ పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాన్ని చూపుతున్న ప్రిన్సిపల్ యువరాజ్

న్యాయం చేసి ఆదుకోండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కోర్టులో కేసు నడుస్తున్న భూమిలో పోలీసు, రెవెన్యూ అధికారులు బలవంతంగా తమ ప్రత్యర్థులతో చేతులు తమను బెదిరించి దున్నించారని రామసముద్రం మండలం నారిగానిపల్లి పంచాయతీ పూలకుంట్ల వారిపల్లెకు చెందిన లక్ష్మన్న ఆరోపించారు. శుక్రవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలసి న్యాయం చెయ్యాలని కోరుతూ మదనపల్లె ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలకుంట్లవారిపల్లిలో తనకు నాలుగు ఎకరాల పొలం ఉందన్నారు. అయితే ఎటువంటి సంబంధం లేని అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు, మరికొందరు కలిసి ఆ భూమిలో మాకు భాగముందని 2008లో కోర్టులో కేసు వేశారని అన్నారు. తామంతా నిరక్షరాస్యులు కావడంతో కేసు ఏమి జరుగుతుందో తెలియక ఓ లాయర్ సంప్రదించి తాము కోర్టుకు పోయామని తెలిపారు. మా లాయర్ విదేశాలకు వెళ్లడంతో వాయిదాలకు వెళ్లలేకపోయామని, 2015లో ప్రత్యర్థులకు కోర్టు టెంప రవరీ ఇంజెక్షన్ ఆర్డర్ మంజూరు చేసిందన్నారు. మా లాయర్ లేనందున ఆ విషయం మాకు ఆలస్యంగా తెలియడంతో తిరిగి కేసును రీ ఓపెన్ చేయించి వాయిదాలకు తిరుగుతున్నామని అన్నారు. ఈ క్రమంలో 2015 ఇంజెక్షన్ ఆర్డర్ కాపీని చూపించి పోలీసు, రెవిన్యూ అధికారులను వెంట పెట్టుకుని తమను బలవంతంగా పొలం నుంచి తరలించి తమ పొలాన్ని దున్నించారని ఆరోపించారు. కోర్టులో ఉన్న భూమిని పోలీసులు కావాలని ఇలా తమ ప్రత్యర్థులకు వత్తాసు పలుకుతూ తమకు అన్యాయం చేస్తున్నారని తమకు న్యాయం చెయ్యాలని కోరారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మన్న

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాలు సేకరించారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, వై జంక్షన్ ప్రాంతాలలోని షాపులు, ప్రజలు, ఫుట్ పాత్ వ్యాపారులు, యువత నుంచి నిధులు సేకరించారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఉద్యోగుల నుంచి విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాల తోపాటు సిబ్బంది, విలేకరులు ఇచ్చిన రూ.16,583 మొత్తాన్ని వయనాడు వరద బాధితుల సహాయార్థం పంపిస్తామని ప్రజాశక్తి జిల్లా మేనేజర్ సిద్దయ్య తెలిపారు. వరద పునరావాస చర్యల్లో కేరళ రాష్ట్రంలోని వామపక్ష ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సిబ్బంది, విలేకరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణలో ప్రజాశక్తి సిబ్బంది, విలేకరులు

గాలివీడు: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి షైజున్నీసా

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-కలికిరి

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ పేర్కొన్నారు. శుక్రవారం చట్టపరమైన అక్షరాస్యతపై అవగాహన సదస్సు కలికిరి జెడ్‌పిటియు కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ జడ్జి గురు అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టపరమైన చర్యలకు దూరంగా ఉండి, హింస, మోసానికి భాధ్యులుగా లేదా బాధితులుగా మారకుండా ఉండటానికి ఉచిత న్యాయ సేవల లభ్యత గురించి తెలిపారు. ర్యాగింగ్‌పై ఉన్న కఠిన శిక్షల గురించి, జెడ్‌పిటియు కళాశాలలో చట్ట పరమైన అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన కాలనీలో వాల్మీకిపురం జడ్జి ఆధ్వర్యంలో మెడికల్ సిహెచ్ వైద్యులు చిన్నరెడ్డప్ప నిర్వహించారు. గిరిజన నాయకుడు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు. **గాలివీడు :** స్థానిక కెజిబివి పాఠశాలలో లీగల్ సర్వీస్ కమిటీ పై లక్కిరెడ్డిపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి షైజున్నీసా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో మహిళ లకు ఉన్న చట్టాలు వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటిస్తూ తన బాల్య దినాలను తలపోసుకుంటూ పిల్లలు గుర్తు చేసుకుంటూ వచ్చారు. నేను కూడా ఆడపిల్ల స్థాయి నుంచి జడ్జి వరకు ఎదిగానని ఒక విద్యార్థిని ఆదర్శంగా మంచి లక్షణాలతో మంచి అలవాటులతో ఉన్న సహవాసాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎస్ఐ నీరజ ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు మూడురోజుల పాటు శిక్షణ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులకు మూడు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రభాకర్‌రావు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 14 వరకు గ్రామపంచాయతీ పరిపాలన గ్రామ అభివృద్ధి పై సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. **గాలివీడు :**స్థానిక ఎంపిడిఒ సభ భవనంలో గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఒపిఆర్‌డి శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమం కలదని కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ వారి ఆదేశానుసారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ వారు గ్రేడ్ వన్ నుంచి ఐదు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రామపంచాయతీ విధులు బాధ్యతలు పంచాయతీరాజ్ చట్టం 1994 పారిశుధ్య నిర్వహణ గ్రామ పంచాయతీల పాత్ర గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రాణాయకులపై నిర్వహణ మరియు వీధి దీపాల మీద శిక్షణ కార్యక్రమం ఉంటుందని మండలంలోని 17 గ్రామాలలో ఉన్న సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి-వీరబల్లి

భోజనాన్ని వడ్డిస్తున్న ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

వీరబల్లి పిహెచ్‌సిలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 9,10 తేదీలలో 30 మంది గర్భిణులకు పౌష్టికాహారం అందించినట్లు ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సొంత ఖర్చులతో గర్భిణులకు భోజన వసతిని కల్పించిన ఎంపిపికి డాక్టర్ జియాఉల్లా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి నెల 9, 10వ తేదీల్లో గర్భిణులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తానన్నారు. మండలంలో నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గర్భిణులు, వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : LAKKIREDDIPALLI
O.S.No.103/2021

Chakrala Jayalakshmi, W/o C.Sreeramulu, aged about 49 years, Hindu, House wife, Resident of Chitluru Village, Ramapuram Mandal, Y.S.R. Kadapa (Now Annamayya) district, presently residing at D.No.14, Ist Floor, Guru, 2nd Street, Ramana Nagar Extension, Minjur, Ponairi Taluk, Thiruvalluru district, Chennai, Tamil Nadu State. **...Petitioner/Plaintiff**

Vs

19. Kopparapu Anil Kumar, S/o Chinna Venkata Subbaiah, Apartment, Saivamsi Residency, Power Nagar, backside of Park, Power Nagar, Masapet, Balanagar, Ranga Reddy District, Telangana State. **...Defendant No.19**

SUMMONS & NOTICES TO RESPONDENT NO.19

Please take notice that the above suit filed against you for partition of the suit property. The said suit and injuction petition I.A.No. 960/2023 and I.A.No.961/2023 are posted for your appearance on 29.08.2024 at 10.30 AM. On that day you should appear before the Hon'ble court and file your objections if any, if you did not appear on that day, the above petitions will decide in your absence as set exparte.

V.BALAJI REDDY, B.A., B.L.
Advocate for Plaintiff,
Lakkireddypalli.
Cell: 9849389451.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నిదియా దేవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అందించిన దరఖాస్తుల క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవెన్యూ రికార్డులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. పలు రికార్డులను పరిశీలించి ప్రజా పరిష్కార వేదికలో వస్తున్న అర్జీలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయాన్ని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి హౌసింగ్ ఎఇకి పలు సూచనలు, సలహాలను తెలిపారు. నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు చెప్పి పనులు సకాలంలో పూర్తి చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నవీన్‌కుమార్, ఎంపిడిఒ నరసింహమూర్తి, హౌసింగ్ ఎఇ రెవెన్యూ ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రిలోనూ..

రాజంపేట అర్బన్ : రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రిని సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు వార్డులను, ఇఇ, డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో డయాలసిస్ చేయించుకుంటున్న నూనెవారిపల్లెకు చెందిన సురేష్ మాట్లాడుతూ డయాలసిస్ కేంద్రంలో వైద్యులు లేరని, ఒక యూరాలజీ డాక్టర్ ఉండాలని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. తనకు గత మూడు నెలల నుంచి పింఛన్ రావడంలేదని చెప్పారు. తన తల్లి పనిచేస్తేనే తాను చికిత్స చేయించుకోవాలని, పింఛన్ రాకపోవడంతో చాలా కష్టంగా ఉందని విన్నవించారు. స్పందించిన సబ్ కలెక్టర్ డయాలసిస్ కేంద్రంలో ఉన్న మేనేజర్‌ను పింఛన్ విషయమై ప్రశ్నించి అతనికి పింఛన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం సూపరిండెంటెంట్ గదికి వెళ్లి ఇన్‌ఛార్జి వైద్యులు డాక్టర్ అనిల్‌తో సమావేశమయ్యారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

పుల్లంపేట: తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

వైద్య పరీక్షలతో సురక్షిత మాతృత్వం సాధ్యం

గర్భిణిని పరీక్షిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలకడ

ఆరోగ్య వైద్య పరీక్షలతో సురక్షిత మాతృత్వం సాధ్యమని ఎర్రకోటపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి ఎన్‌వి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గర్భిణులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ మహిళకు కాన్పు పునర్జన్మ లాంటిదని అన్నారు. మెరుగైన ఆరోగ్య సేవలు అందిపుచ్చుకుని ప్రతి గర్భిణి సురక్షిత మాతృత్వం అలవర్చుకోవాలి అందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం, మీ ఊర్లో చక్కటి అవకాశమని అన్నారు. బరువు, ఎత్తు, అధికరక్తపోటు, మూత్ర, రక్త, మొదలగు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు తమ ఆరోగ్య బృందంతో నిర్వహించినట్లు చెప్పారు. అవసరమైన వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ ,కాల్షియం, అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ఆసుపత్రిలో కాన్పు ఆవశ్యకతను గూర్చి సూచన సలహాలు ఇచ్చారు. కాన్పు కష్టతరమైన గర్భిణులను ఉన్నతస్థాయి ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి జవహర్‌బాబు, ఎంపిహెచ్‌ఇఒ జి.జయరామయ్య, పిహెచ్‌ఎన్ సుబ్బరత్న, స్టాఫ్ నర్సు జె. భారతమ్మ ఆరోగ్య కార్యాకర్తలు, పి. శ్రీలక్ష్మి. డి.వర లక్ష్మి. బి.లక్ష్మి. వి.రమణమ్మ సి.లక్ష్మి దేవి పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారి మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభయాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజనల్ ఉపవైద్యాధికారి డాక్టర్ సానేశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సానే శేఖర్ మాట్లాడుతూ ప్రతినెల 9,10వ తేదీన జరుగు పిఎం ఎస్‌ఎంఎ కార్యక్రమానికి మండల పరిధిలోని గర్భిణులు, ప్రమాదకర గర్భవతులు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. మాతృ మరణాలు, శిశు మరణాలు గుర్తించి తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఐదు రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎఎన్‌సి హైరిస్క్ గర్భిణులను గుర్తించడం. ల్యాబ్ పరీక్షలు, రక్త పరీక్షలు హెచ్ బి, షుగర్, విడిఆర్‌ఎల్ పరీక్షలతో అవసరమైన ఉన్నత స్థాయిలో స్టాండింగ్ పరీక్షలు నిమిత్తం రెఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు మహేష్, కుమారి, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్టు

-ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

జిల్లాలోని కలకడ మండలం కదిరాయ చెరువు గ్రామం వడ్డేపల్లెలో జరిగిన ఓ హత్య కేసు వివరాలను శుక్రవారం ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వడ్డేపల్లిలో జూలై 30న జరిగిన హత్య కేసును ఛేధించినట్లు తెలిపారు. ఈ కేసులోని ఏడుగురు నిందితులను అరెస్టు వారి నుంచి రెండు రాడ్లు, 6 మొబైల్ ఫోన్‌లు, రూ.17,080లు నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. కదిరాయచెరువు గ్రామం వడ్డేపల్లి సమీపంలో అర్ధరాత్రి సమయంలో తన వ్యవసాయ పొలంలో తన కొడుకుతో కలిసి నిద్రిస్తున్న ఉసిరికాయల రామచంద్ర (45) అనే వ్యక్తి హత్యకు గురైనట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని దర్యాప్తుల భాగంగా ఏడుగురు నిందితులను గుర్తించినట్లు చెప్పారు. . ఈ హత్యకు భూవివాదాలే కారణమని పేర్కొన్నారు. మృతుడు రామచంద్ర సోదరుడు శ్రీనాథ్ అదే గ్రామానికి చెందిన కోటకొండ వెంకటేష్ అనే వ్యక్తి మధ్య భూ వివాదం తలెత్తిందన్నారు. వెంకటేష్ జెసిబితో భూమిలో పనులు చేస్తుండగా శ్రీనాథ్ అడ్డుకోవడంతో ఇరువురు ఘర్షణ పడి కలకడ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారని అన్నారు. పోలీసుస్టేషన్‌లో శ్రీనాథ్‌కు తన అన్న రామచంద్ర మద్దతుగా నిలిచాడన్న కారణంతో రామచంద్ర పై పగ పెంచుకున్న నిందితుడు వెంకటేష్ ఎలాగైనా రామచంద్రను హతమార్చాలని పతకం వేశాడని చెప్పారు. వెంకటేష్ కు తెలిసిన ఆరుగురితో కలిసి రామచంద్రను హతమార్చడానికి రూ.3.70లక్షలు సుఫారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని అన్నారు. రూ.1.15లక్షలను నిందితుల్లోని ఒకరైన తుమ్మల సురేష్‌కు ముట్ట చెప్పాడని అన్నారు. రామచంద్ర హతమార్చేందుకు జులై 30వ తేదీ అర్ధరాత్రి సమయంలో గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలోని రేకుల షెడ్డులో తన కుమారుడితో కలిసి నిద్రిస్తున్న సమయంలో రామచంద్ర పై రాడ్లతో దాడి చేసి హతమార్చారన్నారు. నిందితుల్లో ఒకరిని మృతుని కుమారుడు గుర్తుపట్టడంతో మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ముమ్మరంగా దర్యాప్తు చేపట్టి ఈ కేసులోని ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. అరెస్టు అయిన వారిలో కలకడ మండలం కదిరాయని చెరువుకు చెందిన కోటకొండ వెంకటేష్, రామ్మోహన్, పెద్దమండెం మండలం వెలుగల్లుకు చెందిన తుమ్మల సురేష్, పూజారి సురేష్, షేక్ మహమ్మద్ జాఫర్‌లను, మదనపల్లికి చెందిన సయ్యద్ బాషీద్‌అలీ, షేక్ అష్రఫ్‌బాషాలలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్‌పి రామచంద్రారావు, కలకడ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

నిందితుల అరెస్టును చూపుతున్న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- బి.కొత్తకోట

33/11కెవి సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేస్తున్న కారణంగా బి.కొత్తకోట టౌన్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొ న్నారు. మండలంలో రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు.సబ్ స్టేషన్లలో మరమ్మతుల రీత్యా మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు .ప్రజలు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని, ఒంటి గంట తర్వాత యథావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు.

CHANGE OF NAME

I PASUPULETI VENU S/O PASUPULETI VENKATARAMANA, Resident Of D.NO. 1/26 Kaspa, Thumukunta(Post),Galiveedu, Mandal, Annamayya District, Andhra Pradesh, Have Changed My Name PASUPULETI VENU (OLD NAME) TO KALICHERLA SHAIK MAHAMMAAD VASIM (NEW NAME). Hence Forth Iam Being Called as KALICHERLA SHAIK MAHAMMAAD VASIM (NEW NAME)For All Purposes

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కలకడ

దోమల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు కలకడ పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ పంచాయతీ నందు దోమలు విపరీతంగా ఉండటం వల్ల అవి కుట్టడం వల్ల గ్రామస్తులకు విష జ్వరాలు వస్తుండడంతో ఎంపిడిఒ ఆదేశాల మేరకు దోమల నివారణకు చర్య చేపట్టినట్లు తెలిపారు. ఈ దోమల నివారణ కోసం పంచాయతీ సిబ్బందిచే ఫాగింగ్ చేయించామని అన్నారు. గ్రామ ప్రజలు దోమల నివారణ కోసం దోమతెరలు వాడాలని , వేపాకు పొగ వేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సిఐగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు అర్బన్ కొత్త సిఐగా యుగంధర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేలు సిఐగా పనిచేస్తున్న ఆయన బదిలీపై శుక్రవారం పీలేరుకు చేరుకుని తన విధులను స్వీకరించారు. పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న మోహన్‌రెడ్డి రాయచోటి ప్రధాన కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతోపాటు, లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో పెట్టడానికి తన సిబ్బందితో కలిసి కృషి చేస్తానని తెలిపారు.

కల్వర్టును పరిశీలిస్తున్న ఎస్ఇ శ్రీనివాసులు

పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో పుల్లగూర గండిలో జరుగుతున్న కల్వర్టు పనులు నాణ్యత పై క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇ శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చేస్తున్న పనుల నాణ్యతను ఆయన పరిశీలించారు. పనుల్లో ఏమాత్రం నాణ్యత లోపిస్తే బిల్లులో కోత ఉంటుందని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. అనంతరం పనుల నాణ్యతను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాలు వచ్చే అవకాశం ఉందని పనులు త్వరత గతిన పూర్తి చేయాలని క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథరెడ్డి, నాగూర్ రెడ్డిలకు సూచించారు. ఎస్ఇతో క్వాలిటీ కంట్రోల్ ఇఇ సహదేవరెడ్డి, డి ఇ విజయచంద్రారెడ్డి, ఎఇ యూసుబ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పెంచలయ్య

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీసాయి విద్యార్థులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

యోగివేమన విశ్వవిద్యాలయం విడుదల చేసిన 2,4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ సెమిస్టర్ బికామ్ కంప్యూటర్‌లో కోడూరు వేదవతి 10/10జిపిఎ సాధించి యూనివర్సిటీ మొదటి ర్యాంకు సొంతం చేసుకుందని తెలిపారు. అదే గ్రూపులో టి పల్లవి 9.67,కె.రోషిని 9.50, సి.వైష్ణవి9.42 జిపిఎలతో అత్యధిక మార్కులు సాధించినారు. బి జెడ్‌సి గ్రూపులో పి.సుబ్బనరసమ్మ, ఎం. ప్రవల్లిక, ఎస్.సల్మా ఈ ముగ్గురు కూడా 9.75 జిపిఎ తో మొదటి స్థానం సాధించారని పేర్కొన్నారు. బిఎస్‌సి కంప్యూటర్స్‌లో ఎన్ రాజేశ్వరి 9.50 జిపిఎ తో టౌన్ ఫస్ట్ సాధించినపట్లు చెప్పారు. ఎన్.శ్రావణి 9.5, ఎం.పల్లవి, 9.25, జె.హరిప్రియ 9.25, టి.పావనిజ్యోతి 9.25, సి.జాహ్నవి 9.25, కె.తేజశ్రీ 9.25, వి.సంపూర్ణ 9.25, మార్కులను సాదించారు. 4వ సెమిస్టర్ బిఎస్‌సి గ్రూప్‌లో కె.హరిఈశ్వరి, రెడ్డమ్మ 9.59 టౌన్ ఫస్ట్, రబియా 9.48, భావన 9.48, భాను 9.41 మార్కులు సాధించారని అన్నారు. 9.0 జిపిఎకి పైగా మార్కులు సాధించిన వారు సుమారు 40 మంది ఉన్నారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య, డైరెక్టర్ పి.శ్రీనివాసులు ఎస్.ఎన్.శ్రీనివాసులు, కె.చంగల్ రాజు, యు.అనిత, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.

నేడు ఉచిత గుండె పరీక్ష శిబిరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : పట్టణంలోని నక్కలదిన్నె సమీపంలో ఉన్న సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాస్థ్య ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కెటింగ్ హెడ్ పవన్ కోరారు. శనివారం స్వాస్థ్య ఆసుపత్రిలో వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారు ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇసిజి, 2డి ఎకో స్కాన్, బిపి, కార్డియాక్ సర్జన్ కన్సల్టేషన్ వంటి తదితర వసతులను ఉచితంగా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా గుండె సమస్యలతో బాధపడు తున్నట్లు ఈ పరీక్షల్లో తేలితే వారికి ఆరోగ్యశ్రీ కింద వైదేహి హాస్పిటల్‌లో తగు చికిత్సలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని పవన్ కోరారు.

'ఉపాధి' బహిరంగ సభ వాయిదా

ప్రజాశక్తి-తంబళ్లపల్లి :తంబళ్లపల్లి మండలంలో 2023 –24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి శనివారం నిర్వహించ తలపెట్టిన సామాజిక తనిఖీ బహిరంగ సభను వాయిదా వేసినట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఎపిఒ అంజినప్ప తెలిపారు. శాంతి భద్రతల దృశ్య పోలీసుల నుంచి అనుమతి లేకపోవడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బహిరంగ సభ వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. తదుపరి బహిరంగ సభ నిర్వహించే తేదీ త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.

టిడిపి నాయకులపై దాడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: టిడిపి నాయకులపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ముగ్గురు గాయపడడంతో పాటు కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. గాయపడిన ప్రవీణ్ రాయల్, హేమంత్ కుమార్, అజయ్ తదితరులు శుక్రవారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రాయల్ మాట్లాడుతూ నా స్నేహితులు హేమంత్‌కుమార్, అజయ్‌లు కలిసి కారులో స్థానిక జ్ఞానోదయ గ్రౌండ్‌కు వెళుతుండగా అక్కడ కొందరు అల్లరి మూకలు గొడవపడుతున్నారని అన్నారు. వారిని సముదాయించే క్రమంలో తమపైన వారు మూకుమ్మడిగా రాళ్లతో దాడి చేశారని చెప్పారు. రక్త గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నట్లు తెలిపారు. వ్యక్తిగత కక్షలతోనే వైసిపికి చెందిన వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులకు ఫిర్యాదులకు చేసినట్లు తెలిపారు. దాడి చేసిన వారు మత్తుపదార్థాల సేవించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు చొరవ తీసుకొని తమపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితుల ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

12 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-గుర్రంకొండ: పేకాట రాయులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని కుమ్మరపల్లి సమీపంలోని అడవి ప్రాంతంలో భారీ స్థాయిలో పేకాట రాయు డు ఆటాడుతున్న సమాచారం తెలుసుకొని వారిపై తమ సిబ్బందితో దాడి చేసి 12 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.46.60వేలు, 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 12 మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.హెడ్ కాని స్టేబుల్ రమణ, జగదీష్, వేణుగోపాల్, హోంగార్డులు రాఘవరెడ్డి, మదీనాలను అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 70/2020

Shaik Hajeera Khanam, W/o S.Mahaboob Basha, aged about 43 years, Muslim, House wife, residing at D.No.36/587-1, Ashok Nagar, Chinna Chowk, Kadapa City. **...Plaintiff**

Vs

Shaik Ishaq Basha, S/o S.Khadar Razaq, aged about 55 years, Madhavanan Post, Rayachoty Town, Annamayya District. **...Defendant No.2**

నోటీసు

పై కేసులో వాది ప్రతివాది అయిన నీ పై దావా O.S.No. 70/2020 వేసినారు. ప్రతివాది హాజరు కొరకు వాయిదా 13/08/2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. ప్రతివాది ఆ దినము పై కోర్టు నందు హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షములో కేసు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//
P.IMRAN KHAN
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 335/2020
O.S.No. 70/2020

Shaik Hajeera Khanam, W/o S.Mahaboob Basha, aged about 43 years, Muslim, House wife, residing at D.No.36/587-1, Ashok Nagar, Chinna Chowk, Kadapa City. **...Petitioner**

Vs

Shaik Ishaq Basha, S/o S.Khadar Razaq, aged about 55 years, Madhavanan Post, Rayachoty Town, Annamayya District. **...Respondent No.2**

నోటీసు

పై కేసులో వాది ప్రతివాది అయిన నీ పై దావా O.S.No.70/2020 మరియు ఇంజక్షన్ కొరకు I.A.No. 335/2020 పై కోర్టులో దాఖలు చేసినందున ప్రతివాది హాజరు నిమిత్తం వాయిదా 13/08/2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. ప్రతివాది ఆ దినము పై కోర్టు నందు హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షములో కేసు తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//
P.IMRAN KHAN
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 71/2020

Shaik Irshad Basha, S/o S.Khadar Razaq, aged about 29 years, Muslim, Business, residing at D.No.1/450-5, Ashok Nagar, Chinna Chowk, Kadapa City. **...Plaintiff**

Vs

Shaik Ishaq Basha, S/o S.Khadar Razaq, aged about 55 years, Madhavanan Post, Rayachoty Town, Annamayya District. **...Defendant No.2**

నోటీసు

పై కేసులో వాది ప్రతివాది అయిన నీ పై దావా O.S.No. 71/2020 వేసినారు. ప్రతివాది హాజరు కొరకు వాయిదా 13/08/2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. ప్రతివాది ఆ దినము పై కోర్టు నందు హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షములో కేసు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//
P.IMRAN KHAN
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 336/2020
O.S.No. 71/2020

Shaik Irshad Basha, S/o S.Khadar Razaq, aged about 29 years, Muslim, Business, residing at D.No.1/450-5, Ashok Nagar, Chinna Chowk, Kadapa City. **...Petitioner**

Vs

Shaik Ishaq Basha, S/o S.Khadar Razaq, aged about 55 years, Madhavanan Post, Rayachoty Town, Annamayya District. **...Respondent No.2**

నోటీసు

పై కేసులో వాది ప్రతివాది అయిన నీ పై దావా O.S.No.71/2020 మరియు I.A.No. 336/2020 పై కోర్టులో దాఖలు చేసినందున ప్రతివాది హాజరు నిమిత్తం వాయిదా 13/08/2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. ప్రతివాది ఆ దినము పై కోర్టు నందు హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షములో కేసు తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//
P.IMRAN KHAN
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 72/2020

Shaik Chand Basha, S/o S.Khadar Razaq, aged about 45 years, Muslim, Business, residing at D.No.36/450-5, Ashok Nagar, Chinna Chowk, Kadapa City. **...Plaintiff**

Vs

Shaik Ishaq Basha, S/o S.Khadar Razaq, aged about 55 years, Madhavanan Post, Rayachoty Town, Annamayya District. **...Defendant No.2**

నోటీసు

పై కేసులో వాది ప్రతివాది అయిన నీ పై దావా O.S.No. 72/2020 వేసినారు. ప్రతివాది హాజరు కొరకు వాయిదా 13/08/2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. ప్రతివాది ఆ దినము పై కోర్టు నందు హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షములో కేసు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//
P.IMRAN KHAN
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 337/2020
O.S.No. 72/2020

Shaik Chand Basha, S/o S.Khadar Razaq, aged about 45 years, Muslim, Business, residing at D.No.36/450-5, Ashok Nagar, Chinna Chowk, Kadapa City. **...Petitioner**

Vs

Shaik Ishaq Basha, S/o S.Khadar Razaq, aged about 55 years, Madhavanan Post, Rayachoty Town, Annamayya District. **...Respondent No.2**

నోటీసు

పై కేసులో వాది ప్రతివాది అయిన నీ పై దావా O.S.No.72/2020 మరియు I.A.No. 337/2020 పై కోర్టులో దాఖలు చేసినందున ప్రతివాది హాజరు నిమిత్తం వాయిదా 13/08/2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. ప్రతివాది ఆ దినము పై కోర్టు నందు హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షములో కేసు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//
P.IMRAN KHAN
Advocate,
Kadapa.